# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

30 ఏళ్ళ ప్రస్థానం · వార్షికోత్సవం · 1996 - 2026


## ప్రజల నాలుకలపై...జీవించిన కవి అన్నమయ్య

- జాతీయ సదస్సులో డాక్టర్ కరణం శ్రీనివాసులు రెడ్డి



పాకాల, ఆగస్టు 27 ప్రభాతవార్త: సామాన్య ప్రజల నాలుకలపై చిరస్థాయిగా జీవించిన యుగకవి తాళ్ళపాక అన్నమయ్య అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కరణం శ్రీనివాసులు రెడ్డి కొనియాడారు. పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం, తిరుమల తిరుపతి దేవ స్థానం (టీటీడీ) అన్నమాచార్య ప్రాజెక్టు సంయుక్త ఆధ్వ ర్యంలో అన్నమాచార్య సంకీర్తనలు శ్రీ వేంకటేశ్వర వైభవం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ను ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేస్తూ అణగారిన వర్గాల ఆలయ ప్రవేశం, స్త్రీ విద్య ప్రోత్సాహం వంటి సామాజిక అంశాలను తన సంకీర్తనల్లో ప్రస్తావించి, భగవంతునిలో సామాన్యుడిని, సామాన్యుడిలో భగవంతుడిని దర్శించిన మహనీ యుడు అన్నమయ్య అని, అందుకే ఆయన నిఖార్సైన ప్రజా కవిగా నిలిచారని తెలిపారు. ఈ సదస్సులో ఆత్మీయ అతిథిగా హాజరైన డాక్టర్ చెన్నకేశవులు మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తనల్లోని భావసౌందర్యం మనసును ఎంతగానో రంజింపజేస్తుందన్నారు. శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, దానికి సంగీత సాహిత్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తనల్లో శరణాగత భక్తి ప్రధానంగా కనిపిస్తుందని తెలిపారు. అన్నమాచార్య ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు 150కి పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులను విజయవంతంగా నిర్వహించినట్లు ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ సి.లత వెల్లడించారు. మారుతున్న కాలంలో అన్నమయ్య సంకీర్తనల విశిష్టతను నేటి తరానికి అందించే లక్ష్యంతోనే ఈ జాతీయ సదస్సును ఏర్పాటు చేసినట్లు సదస్సు సంచాలకులు డాక్టర్ ఈశ్వరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ కుమార్, అధ్యాపక బృందం డాక్టర్ హరినాయుడు, నరసింహులు, వాసు, రాజీవ్ బాబు, రమ్యజ్యోతి, నాగరాజు, దివ్య, సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### పేద రోగులకు మరింత మెరుగైన...

## వైద్య సేవలందించడమే స్విమ్స్ లక్ష్యం

**స్విమ్స్ ఇన్‌చార్జి సంచాలకులుగా... డాక్టర్ జి.జగదీష్ బాధ్యతల స్వీకరణ**





స్విమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి డాక్టర్ జగదీష్

తిరుపతి హెల్త్, ఆగస్టు 27 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సంచాలకులు, ఉపకులపతి (ఎఫ్ఏసి)గా డాక్టర్ జి.జగదీష్ గురువారం ఉదయం పాత డైరెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ డైరెక్టర్ డా. అలోక్ సచన్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా స్విమ్స్‌లోని ఎన్టీఆర్ సర్కిల్లో శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. డా. జగదీష్ బాధ్యతల స్వీకరణ అనంతరం తిరుమలలోని ఛైర్మన్ కార్యాల యంలో టిటిడి ఛైర్మన్, స్విమ్స్ యూనివర్సిటీ ఛాన్సలర్ బిఆర్. నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి తన జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. స్విమ్స్‌లోని తన కార్యాలయంలో డా. జగదీష్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకెళ్తామని తెలిపారు. స్విమ్స్ డాక్టర్ల బృందంతో సమన్వయం చేసుకుని పేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో బర్డ్ హాస్పిటల్‌తో పాటు స్విమ్స్ హాస్పిటల్‌ను రాష్ట్రంలోనే ప్రముఖ ఆసుపత్రిగా తీర్చిదిద్ది ఎలాంటి వ్యాధులనైనా నయం చేసేలా ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతామన్నారు. తిరుపతికి 50 కి.మి పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరిగిన అంబులెన్సుల ద్వారా స్విమ్స్‌కు తీసుకొచ్చి తక్షణం అత్యవసర చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మరో ఆరు నెలల్లో శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి రానుందని, ఈ భవనం పై అంతస్థులో ఎయిర్ అంబులెన్సు సౌకర్యం వుంటుందని చెప్పారు. స్విమ్స్‌లో అత్యవసరసేవల విభాగాన్ని మరింత విస్తరింపజేస్తామని, బ్లడ్ సెంటర్ సేవలను మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, టి.టి.డి. ఛైర్మన్ బి.ఆర్.నాయుడుకి, ఇ.ఓ.ముద్దాడ రవిచంద్రకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ హాస్పిటల్, బర్డ్ హాస్పిటల్ వైద్యులు, ఫ్యాకల్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

### తిరుపతి మేయర్ సీటుపై ...

## జెన్ -జీ చూపు!

ప్రభాతవార్త-తిరుపతి:

రాష్ట్రంలోనే తిరుపతికున్న ప్రాధాన్యత,ప్రాముఖ్యత దృష్ట్యా రాజకీయపార్టీలకు ప్రత్యేక దృష్టి ఉంది. 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొలిరోజుల్లోనే ఎన్టీరామారావు తిరుపతి నుండే సమరశంఖం పూరించడం, తొలిప్రాధాన్యతగా తిరుపతి నియోజకవర్గం నుండి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందడం తెలిసిందే. ఆ తరువాత రాజకీయంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు, సుదీర్ఘరాజకీయ అనుభవం ఉన్న సిఎం కూడా తిరుపతిలోనే రాజకీయ ప్రస్థానం ప్రారంభించాడు. 2019లో తిరుపతి మున్సిపాల్టీ హోదా నుండి నగర పాలక సంస్థ (మున్సిపల్ కార్పొరేషన్) స్థాయికి రూపాంతరం చెందింది. అప్పటి వరకు మున్సిపాల్టీగానే ఛైర్మన్ కుర్చీతోనే పాలన సాగించారు. అయితే 2021లో తొలిసారిగా తిరుపతి నగరపాలకసంస్థకు మేయర్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో అనూహ్యంగా అప్పటి వైసిపి అధికార పార్టీ మేయర్ కుర్చీని కైవశం చేసుకుంది.స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో తిరుపతి మేయర్ ఎన్నికలపై జెన్ జీ యువత దృష్టి సారించింది. రాజకీయ ప్రభావం ఉన్న తిరుపతిలో జెన్ జీ పాగా వేసేందుకు ఐదుగురు సభ్యుల బృందం వారం రోజులుగా తిరుపతిలోనే మకా వేసి రహస్య సర్వే చేస్తున్నట్టు తెలుస్తోంది. 2021 లో తొలిసారిగా జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిసి ( యాదవ) సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ ఆర్ శిరీష యాదవ్ మేయర్ గా ఎన్నికయ్యారు. జరగనున్న ఎన్నికల్లో మేయర్ పదవి కోసం కూటమి పార్టీలు, వైసిపి, కాంగ్రెస్ పార్టీ నుంచి బలిజ, రెడ్డి, యాదవ సామాజిక వర్గం నాయకులు పోటీ పడుతున్నారు. ఇప్పటి వరకు మేయర్ , కార్పొరేటర్ పదవుల రిజర్వేషన్లు ప్రకటించ లేదు. సర్ కార్యక్రమం పూర్తయిన తరువాత రిజర్వేషన్లు నిర్ణయిస్తారు. మేయర్ ఎన్నికల్లో ఈ సారి జనరల్ అవుతుందని పలువురు భావిస్తున్నారు. ఈ సారి ప్రత్యక్ష ఎన్నికలు జరుపుతున్నందున పాత రిజర్వేషన్ వర్తించదని కొందరు వాదిస్తున్నారు. ఇందుకు రాజకీయ కుటుంబ నేపథ్యం, తటస్థ భావాలు, సేవా దృక్పదం ఉన్న యువత కోసం అన్వేషిస్తున్నారు. వారి సర్వేలో కొందరి పేర్లు పరిశీలనకు వచ్చినట్టు సమాచారం. ఈ టీమ్ రహస్య సర్వేలో ఇంకా పరిశీలనలో ఉత్సాహవంతులైన చురుకైన యువకుల పేర్లు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

- 31న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి - రాష్ట్ర రజక ఎస్‌సి సాధన కమిటీ డిమాండ్



చిత్తూరురూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త: 18 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో కొనసాగుతున్నారనీ, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం బిసి జాబి తాలో కొనసాగడం ఎంత వరకు సమంజసమని ఏపి రాష్ట్ర రజక ఎస్‌సి సాధన కమిటీ కన్వీనర్ అక్కినపల్లి లక్ష్మయ్య, కోర్ కమిటీ సభ్యులు పి.షణ్ము గం ప్రశ్నించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశంలో 18 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు షెడ్యూల్డ్ కులాల జాబితాలో కొనసాగు తున్నా రని, ఆంధ్రప్రదేశ్ మాత్రం బిసి జాబితాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. 2014టిడిపి మేనిఫె స్టోలో రజక కులాన్ని ఎస్సీగా గుర్తించడానికి కమిటీ వేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే సమయంలో అధ్యయన కమిటీ ఏర్పాటు చేసారని, ప్రభుత్వం మారడంతో తర్వాత వచ్చిన వైసిపి ఈ అంశాన్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. తదుపరి 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రజకులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్పించే విషయం కట్టుబడి వున్నామని బిసి డిక్లరేషన్‌లో ప్రకటించారన్నారు. అధికారంలోని వచ్చిన తెలుగుదేశం పార్టీ రెండు సంవత్సరాలు గడచినా ఇప్పటివరకు చెప్పిన మాటలు పట్టించుకోకపోవడం దురదృష్టకర మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కమిటీని చర్చలకు ఆహ్వానించి వాయిదాలు వేయడం చూస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది విషయం గ్రహించామన్నారు. రజక ఎస్సీ సాధన కోర్ కమిటీ మేరకు ఈ నెల 31వ తేది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి చేయనున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేసారు. కోర్ కమిటీ సభ్యులు సోమశేఖర్, రమేష్‌బాబు, అర్జున్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### మానస సరోవర్ యాత్రకు వెళ్ళి...

## కుప్పం వాసి అదృశ్యం!

- ఈ నెల 13న హైదరాబాద్ నుంచి నేపాల్‌కు పయనం
- క్షేమంగా తిరిగి రావాలని కుటుంబం ఎదురుచూపు

- నేపాల్ వరదల నేపథ్యంలో ఘటన.. కుటుంబీకుల్లో ఆందోళన



నేపాల్‌లో అదృశ్యమైన కుప్పం వాసి బాలసుబ్రమణ్యం (ఫైల్ ఫోటో)

కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త : కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన ఓ కుప్పం వాసి నేపాల్ దేశంలో అదృశ్యమైన సంఘటన గురువారం వెలుగు చూసింది. గత రెండురోజులుగా అతని ఫోన్ పనిచేయకపోవడం, ఎలాంటి సమాచారం లేకపోవడంతో పాటు నేపాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టిం చడంతో అతని కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. కుప్పం పట్టణంకు చెందిన కుప్పం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వివిఎస్ శ్రీకాంత్ సోదరుడు వివిఎస్ బాలసుబ్రమణ్యం అమెరికా దేశంలో గ్రీన్‌కార్డ్ హోల్డర్‌గా ఉన్నాడు. ఇతను యుఎస్ఎ నుంచి హైదరాబాద్‌కు నెలరోజుల ముందు వచ్చి కోయంబత్తూరుకు చెందిన ఈషా ఫౌండేషన్ వారు నిర్వహించే ఈషా కైలాష్ యాత్రకు సన్నద్ధమయ్యాడు. ఈనెల 13వతేది బాలసుబ్రమణ్యం తన సహచర బృందంతో కలసి హైదరాబాద్ నుంచి నేపాల్‌కు పయనమయ్యాడు. అక్కడ మానస సరోవర్ యాత్ర సందర్భంగా కుటుంబీకులకు ఫోన్‌లో వీడియో కాల్స్ చేసి యాత్రను చూపించాడు. ఈనెల 25వతేది మంగళవారం బాలసుబ్రమణ్యం తమ కుటుంబీకులకు ఫోన్ చేసి ఈనెల 28వ తేది మంగళవారం హైదరాబాద్‌కు వస్తున్నానని ప్రస్తుతం బృందం సభ్యులతో కలసి గైరఖ్ ఇమ్మిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్నట్లు పేర్కొన్నాడని బాలసుబ్రమణ్యం సోదరుడు వివిఎస్ శ్రీకాంత్ పాత్రికేయులకు తెలిపారు. అయితే మంగళవారం నుంచి మరలా అతని నుంచి ఎలాంటి ఫోన్ రాకపోవడంతో పాటు తాము ఫోన్ చేస్తే ఔట్ ఆఫ్ సర్వీస్ ఏరియా అంటూ రావడంతో ఆశిద్దాం. పాటు నేపాల్‌లో బుధవారం వరదలు సృష్టించిన బీభత్సంతో ఆందోళన చెందుతు న్నట్లు చెప్పారు. ఈ విషయంగా ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌కు సమాచారం ఇవ్వగా కుప్పం వ్యక్తి విషయం అని ప్రత్యేకంగా చొరవ చూపారన్నారు. తన సోదరుడి ఆచూకీ గుర్తించి తమకు సమాచారం అందిం చాలని కోరినట్లు చెప్పారు. కాగా మంత్రి లోకేష్ నేపాల్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికుల యోగక్షేమాలపై సమీక్షిస్తున్నారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏడుగురు ఎపి యాత్రికుల క్షేమ సమాచారాలను ఢిల్లీలోని ఎపి భవన్ అధికారుల ద్వారా తెలుసు కుంటున్నారు. నలుగురు యాత్రికులు సురక్షితంగా ఉన్నారని కుప్పంకు చెందిన బాలసుబ్రమణ్యం, ఈశ ఫౌండేషన్ గ్రూప్‌కు చెందిన శశికుమార్, రాజ్యలక్ష్మిల ఆచూకీ లభించలేదని ఎపి భవన్ అధికారులు వెల్లడించారు. అదృశ్యమైన ముగ్గురి ఆచూకీ కనుగొనేందుకు కేంద్రంతో నిరంతరం చర్చలు జరపాలని మంత్రి లోకేష్ ఎపి భవన్ అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా అదృశ్యమైన బాలసుబ్రమణ్యంకు భార్య, ఇద్దరు పిల్లలు సంతాన ం. దేశం కాని దేశం వెళ్లి అదృశ్యమైన బాలసుబ్రమణ్యం ఆచూకీ కోసం అతని కుటుంబం వేయి కళ్లతో ఎదురుచూస్తోంది. బాలసుబ్రమణ్యం క్షేమంగా తిరిగి రావాలని

## యువత భవిష్యత్తుకు జాబ్‌మేళా బాటలు : కలెక్టర్






జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తదితరులు

చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త: యువత భవిష్యత్తుకు జాబ్ మేళా బాటలు వేస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖలో ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎస్‌విసిఇటీ) కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఉద్యోగార్థులు హాజరై ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ ఎం.మోహన్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం గత నెల రోజులుగా సమన్వయం చేసుకుంటూ వివిధ కంపెనీలను జాబ్ మేళాకు తీసుకురావడంలో 1ఎం1బి సంస్థ అందించిన సహకారం అభినందనీయమన్నారు. ప్రస్తుతం దేశంలో 15-29 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన యువత పెద్ద సంఖ్యలో వున్నారని, వీరిలో అధిక శాతం విద్యాభ్యాసం పూర్తి చేసుకుని త్వరలో ఉద్యోగ రంగంలో ప్రవేశించనున్నారన్నారు. యువతలో విద్యార్హతలకు అనుగుణమైన ఉద్యోగ నైపుణ్యాల మధ్య కొంత అంతరం వుందని, దీనిని అధిగమించడానికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికే జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళా చిత్తూరు నియోజకవర్గంకు మాత్రమే పరిమితం కాకుండా జిల్లా నలుమూలల నుండి యువత హాజరయ్యారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 7 వేల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించగా, 3వేల మందికి ఉద్యోగ అవకావాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. యువత ప్రారంభంలో ఏదో ఒక ఉద్యోగంలో చేరి ఆపై మంచి ఉద్యోగం కోసం ప్రయత్నించే వరకు ఆ ఉద్యోగంలో కొనసాగుతూ అనుభవంను సంపాదించా లన్నారు. చిత్తూరు నియోజకవర్గంకు మరిన్ని పరిశ్రమలు తీసుకురావడానికి తాను నిరంతరం ప్రయత్నిస్తున్నానన్నారు. చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీకి సంబంధించి సుమారు 88 ఎకరాల భూమిని పరిశ్రమల ఏర్పాటుకు వినియోగించే అవకాశాలపై బెంగళూరుకు చెందిన ఎంబసీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధులతో చర్చిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే చిత్తూరులోనే సాఫ్ట్‌వేర్, ఐటి రంగానికి సంబంధించిన అవకాశాలను కల్పించేందుకు టెక్ పార్క్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు నాయుడుతో చర్చించడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో అందుబాటులోకి వస్తున్న ఎక్స్‌ప్రెస్ హైవేల కారణంగా భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు, కంపెనీలు చిత్తూరుకు వచ్చే అవకాశం వుందన్నారు. అలాగే కుప్పంలో రానున్న కార్గో విమానాశ్రయం ఆధారంగా చేసుకుని భవిష్యత్తులో ఏర్పడే పరిశ్రమలు, కంపెనీల ద్వారా చిత్తూరు ప్రాంతానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్‌రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి పద్మజ, వివిధ కంపెనీలు హెచ్‌ఓడిలు, ఇతర సంబంధిత అధికారులు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం చెరువులో...మహిళల ఏడుపులు

- వానలు కురిపించాలని దేవుడికి వేడుకోలు
- కుప్పం మండలం మిట్టపల్లి చెరువులో వింత ఆచారం



చెరువులో కూర్చుని ఏడుస్తున్న మహిళలు

కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త : సాధారణంగా వర్షాలు కురవకపోతే గ్రామాల్లో ఊరి ముందర ముళ్ల కంపలు వేసి ఊర ంతా ఒకరోజు వలస వెళ్లడం లేదా మండూకాల (కప్పలు)కు పెళ్లి చేయడం లేదా ఆలయాల్లో వరుణయాగాలు జరపడం పరిపాటి. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో ప్రస్తుతం వర్షాకాలం అయినా సాధారణ వర్షపాతం సైతం నమోదు కాలేని పరిస్థితి నెలకొంది. వర్షం కురిస్తే చాలు దేవుడా అని ప్రజలు, రైతులు అనుకుంటున్నారు. కాగా వర్షాల కోసం కుప్పం మండలం మిట్టపల్లి గ్రామంలో మహిళలకు ఓ వింత ఆచారాన్ని చేపట్టారు. బుధవారం రాత్రి మిట్టపల్లి చెరువులో గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఓచోట కూర్చుని వర్షాలు కురిపించాలంటూ భోరున ఏడ్చుతూ దేవుడ్ని వేడుకున్నారు. వానలు కురవాలి సామీ మమ్మల్ని చల్లంగ సూడు సామీ అంటూ మహిళలు పెద్ద ఎత్తున ఏడ్చుతూ వేడుకోవడం చోటు చేసుకుంది.

### జాతీయ స్థాయిలో...

## అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు

- 29న విజేతలకు బహుమతి ప్రధానం - ఈ నెల 28న డ్రగ్స్ వద్దు...స్పోర్ట్స్ ముద్దు ర్యాలీ



అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల వివరాల తెలియజేస్తున్న శాప్ ఛైర్మన్

తిరుపతి క్రీడ, ఆగస్టు 27 ప్రభాతవార్త: భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్న ఈ క్రీడా పోటీలు ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదవడం గర్వకారణమన్నారు. గురువారం శాప్ చైర్మన్ రవి నాయుడు శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అమరావతి ఛాంపియన్షిప్ మీడియా సమావేశం నిర్వహించారు. ముగింపు వేడుకల్లో పాల్గొన్న శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రులు, మంత్రులు కొల్లు రవీంద్ర, మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0కు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించామని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0లో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 7 వేల మంది క్రీడాకారులు భాగస్వామ్యం కాగా, జిల్లాస్థాయి పోటీల్లో 84 వేల మంది మరియు రాష్ట్రస్థాయి 10 పదివేల మంది క్రీడాకారులు ప్రత్యక్షంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్ ద్వారా రాష్ట్రంలో క్రీడా వాతావరణం మరింత బలోపేతమైందని, ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక ముందడుగు అని రవినాయుడు అన్నారు. గతంలో అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న పలువురు క్రీడాకారులు నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, ముఖ్యంగా ఏషియన్ గేమ్స్‌లో ప్రతిభ చాటుతున్న క్రీడాకారులను చూడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులను చిన్న వయసు నుంచే ప్రోత్సహించి, వారికి మెరుగైన వేదికలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**- 28న 'డ్రగ్స్ వద్దు.. స్పోర్ట్స్ ముద్దు' భారీ ర్యాలీ**

క్రీడలతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని రవి నాయుడు తెలిపారు. ఆగస్టు 28వ తేదీన ఎన్టీఆర్ స్టేడియం నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు 'డ్రగ్స్ వద్దు.. స్పోర్ట్స్ ముద్దు అనే నినాదంతో అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీలో నగరవాసులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఆగస్టు 29న హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు రవి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, మండేపల్లి రాంప్రసాద్ రెడ్డితో పాటు ఇతర ప్రజా ప్రతినిధులను ఆహ్వానించినట్లు తెలిపారు. క్రీడాకారులను మరింత ప్రోత్సహించే చర్యల్లో భాగంగా, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సుమారు 270 మంది క్రీడాకారులకు రూ.8 కోట్లకు పైగా ప్రోత్సాహక నగదు బకాయిలను ఆగస్టు 29న నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రకటించారు. 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' కోసం ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలనీ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలని రవి నాయుడు కోరారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన తిరుపతి నగరపాలక సంస్థ, జిల్లా పోలీసు యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖలు, అధికారులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్ది, భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో దేశానికి పతకాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, ఏఓ రామవత్ రమణ నాయక్, శాప్ బోర్డు సభ్యురాలు డబుల్ ఒలింపియన్ ఇ.రజని తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు



చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్యం కోసం వచ్చిన రోగులకు వైద్య సిబ్బంది నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రశాంత్‌నగర్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, సంజీవని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలక్టర్ సుమిత్‌కుమార్ పిహెచ్‌సిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ల్యాబొరేటరీ సేవలు, డిజిటల్ నర్వ్ సెంటర్, పారిశుధ్యం తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిహెచ్‌సిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వైద్య సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పారిశుధ్య నిర్వహణపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఇది వరకే కలెక్టర్ నిధుల నుండి ప్రశాంత్ నగర్ అర్బన్ పిహెఛ్‌సికి రూ.1.50 లక్షలు మంజూరు చేశామని, ఆ నిధులతో చేపట్టిన పనుల వివరాలను కలెక్టర్ వైద్యాధికారులకు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులు అందుబాటులో వుండేలా ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పిహెచ్‌సి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు తమ ఆభా ఐడి(ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్)ను సృష్టించుకుని డిజిటల్ ఆరోగ్య రికార్డులను భద్రపరచుకోవాలన్నారు. ఆభా ఐడి ద్వారా ఆరోగ్య రికార్డులను అనుసంధానం చేసుకోవచ్చునన్నారు.

## కాశీ విశ్వేశ్వరాలయంలో పౌర్ణమి పూజలు



రామకుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వరాలయంలో బుధవారం పౌర్ణమి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సా ్వమి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయంలో దీపాలు వెలిగించి శివనామస్మరణ చేశారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం జరిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలి



రామకుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

రామకుప్పం మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య పనులపై కార్మికులు దృష్టి సారించాలని ఎంపిడిఒ అశ్విని ఆదేశించారు. గురువారం పంచాయతీ కార్యాలయంను ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా నిత్యం ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి చెత్తసేకరణ చేయడంతో పాటు రోడ్డును శుభ్రపరచాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ పనులు చేపట్టాలని ఇఒను ఆదేశించారు. అనంతరం డంపింగ్‌యార్డు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఇఒ సోమశేఖర్ పాల్గొన్నారు.

## స్పెషల్ టెట్ నోటిఫికేషన్ సత్వరం సవరణ

### – గాంధీ విగ్రహం ఎదుట ఎస్టీయు ఆధ్వర్యంలో నిరసన



చిత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు కల్గించే పలు అంశాలు వుండటంతో నోటిఫికేషన్‌ను సత్వరం సవరించాలని డిమాండ్ చేస్తూ ఎస్టీయు ఆధ్వర్యంలో చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట శుక్రవారం ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీయు నాయకులు గంటామోహన్ మాట్లాడుతూ సర్వీసులో వున్న ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిగణనలోకి తీసుకుని స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీ-సెట్ తరహాలో స్పెషల్ టెట్ పరీక్షను ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ఉపాధ్యాయులు పాఠశాలల్లో బోధించే సంబంధిత సబ్జెక్టుకు మాత్రమే టెట్ సిలబస్‌ను పరిమితం చేయాలన్నారు. అలాగే డిపార్ట్‌మెంట్ పరీక్షల తరహాలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత మార్కులను 60 శాతంకు పరిమితం చేస్తూ నిబంధనలను సడలించాలన్నారు. అలాగే ఇన్ సర్వీసు టీచర్లను టెట్ నుండి పూర్తిగా మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఎస్టీయు అధ్యక్ష, కార్యదర్శులు మదన్‌మోహన్‌రెడ్డి, షేక్ ఇలియాజ్‌లు, ఆర్థిక కార్యదర్శి ఎ.పురు షోత్తం, నాయకులు పురుషోత్తం, దేవరాజులురెడ్డి, రాధాకుమారి, నీలవేణి, సుబ్రమణ్యంపిళ్ళై, గణపతి, గోవింద ప్రసాద్,బొబ్బిలిరెడ్డి, ఢిల్లీ ప్రకాష్, అమర్, కుబేర్‌నాయుడు, బాలకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

చిత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:



కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ సమావేశ భవనం సమీపంలో వున్న ఈవిఎం గోడౌన్‌ను గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ గోడౌన్‌కు వేసిన షట్టర్లు, సీళ్ళు, తాళాలను పరిశీలించారు. అలాగే గోడౌన్ భద్రత కోసం నియమించిన పోలీసు సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. అలాగే గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరా ఫుటేజ్‌లతో పరిసరాల పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ గోడౌన్ భద్రతకు కాపలా వున్న పోలీసులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మోహన్‌కుమార్, జిల్లా సహకార అధికారి, ఇవిఎం గోడౌన్ నోడల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, కలెక్టరేట్‌లోని ఎలక్షన్ సూపరిటెండెంట్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇ-వాహనాల వాడకంకు ప్రోత్సాహం




### – కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, ఆగస్టు27 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం ప్రాంతంలో పర్యావరణ హితం కోసం ఇ-వాహనాల వాడకాన్ని ప్రోత్సహిస్తామని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. గురువారం కుప్పం పట్టణంలో ఇ-రాయిస్ మోటార్స్ వాహనాల షోరూంను కడ పి.డి. వికాస్ మర్మత్, పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కోఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ ప్రారంభించారు. కడ పి.డి. మాట్లాడుతూ ఇ-రాయిస్ సంస్థ కుప్పం ప్రాంతంలో ఇ-ఆటోలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమను సుమారు 300కోట్లతో ఏర్పాటుచేస్తోందన్నారు. ఇదివరకే ఈ పరిశ్రమకు సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారన్నారు. విజలాపురం వద్ద ఇ -రాయిస్ మోటార్స్ పరిశ్రమ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వాడకంకు ప్రాధాన్యత ఇవ్వాలని పి.డి. సూచించారు. కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కార్పోరేషన్ డైరెక్టర్లు శరవణ, వేణుగోపాల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ



కుప్పం,ఆగస్టు27 ప్రభాతవార్త:

స్థానిక పాతపేట మునస్వామిపురం కాలనీలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో కడ సభ్యుడు రాజ్‌కుమార్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా హాస్టల్‌లో ఉన్న వసతులు పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంను సైతం తనిఖీ చేశారు. అక్కడ పిల్లలకు అందించే ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం, కోడిగుడ్ల పంపిణీని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు.

## కుప్పం తహశీల్దార్‌గా రమేష్‌బాబు కొనసాగింపు



కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

మండల తహశీల్దార్‌గా రమేష్‌బాబును కొనసాగిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉత ్తర్వులు జారీ చేశారు. తొలుత కుప్పం తహశీల్దార్‌గా కడ కార్యాలయం తహశీల్దార్ శివయ్యను నియమించారు. అయితే పాలనాపరమైన కారణాలచేత తహశీల్దార్‌గా రమేష్‌బాబును కొనసాగించాలని భావించి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

## 25లక్షలతో ఆలయ నిర్మాణంకు భూమిపూజ

శాంతిపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త:



మండలంలోని పంచాయతీ కేంద్రమైన మఠం గ్రామంలో శ్రీ వినాయకస్వామి ఆలయ నిర్మాణంకు బుధవారం భూమి పూజను పెద్ద ఎత్తున నిర్వహించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ నిర్మాణంకు 25లక్షలు మంజూరైనట్లు టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ తెలిపారు. మండలంలో పలు ఆలయాలను శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు, టిటిడి పాలకమండలికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధనరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ గోపాల్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు గిరిధర్, మణి, రాజేంద్ర, చంద్ర, రాజు, కార్పోరేషన్ డైరెక్టర్ పెద్దన్న, మురళి, మంజునాథ్ గౌడు, బాలమురుగన్, జయపాల్, గోవిందరాజులు, నాగరాజు, అనసూయ, శకుంతల పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు వరం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

### - సిఎం చంద్రబాబు చొరవతో కడ, ఆదిత్య బిర్లా గ్రూప్‌చే నిర్వహణ !!

కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

కుప్పం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకై వారికి ఆయా రంగాల్లో తగు శిక్షణ కల్పించేందుకు సిఎం చంద్రబాబునాయుడు చొరవతో కుప్పంలో ఏర్పాటైన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిరుద్యోగ యువతకు వరంలా మారింది.కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ), ఆదిత్య బిర్లా హిండాల్కో గ్రూప్ అధ్వర్యంలో కుప్పం పట్టణంలోని బైపాస్ రోడ్‌లోని నవదిశ సెంటర్‌లో ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ఈఏడాది జనవరి 30న సిఎం చంద్రబాబు ఈ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. సుమారు 20వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారు. ఈ కేంద్రంలో యువతకు ఉచితంగా శిక్షణ కల్పిస్తున్నారు. వెల్డింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, సిఎన్‌సి విఎంసి ఆపరేటర్,




పేషెంట్ కేర్ అసిస్టెంట్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అసోసియేట్, ఫ్యాషన్ టెక్నీషియన్ వంటి కోర్సుల్లో శిక్షణ కల్పిస్తున్నారు. ఈకోర్సులకు మూడు నుంచి నాలుగు నెలల శిక్షణ సమయం ఉంటుంది. పదవ తరగతి, ఐటిఐ, డిప్లమో, ఇంటర్, డిగ్రీ కోర్సులు చదివిన యువతీయువకులు ఈ శిక్షణ కార్యక్రమాలను సది ్వనియోగం చేసుకోవచ్చు. ఇక ్కడ శిక్షణ పొందే యువతీయువకులకు నిర్వాహకులే వందశాతం ప్లేస్‌మెంట్ కల్పించేందుకు సహకారం అందిస్తున్నారు. కుప్పం ప్రాంత యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుంది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరం



గంగాధర నెల్లూరు ఆగస్టు 27 ప్రభాతవార్త:

విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, వీరి ద్వారా పాఠశాలలో ఆధునిక వసతులు కల్పన సులభతరం అవుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి చెందాలని పశుసంవర్ధకశాఖ ఎడి మోహన్‌మురళి అన్నారు. మండలంలోని నెల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పశుసంవర్ధకశాఖ ఎడి మోహన్ మురళి ప్రోత్సాహంతో పశుసంవర్ధకశాఖ ఇండియా ప్రైవేట్ లామిటెడ్ వారు విద్యార్థులు క్లాస్ రూమ్‌లో కూర్చునేందుకు వీలుగా సుమారు 75వేల విలువచేసే 25 బెంచీలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలంటే కనీస సౌకర్యాలు అవసరమని దీనిలో భాగంగానే పాఠశాలకు ఈ చిరు సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. ప్రధానోపాధ్యాయిని సుబ్బరత్నమ్మ పాఠశాల సిబ్బంది దాతలకు సత్కరించి అభినందిచారు.ఈ కార్యక్రమంలో యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ సంస్థ సిబ్బంది రాంప్రసాద్ నరసిహులు ఉపాధ్యాయులు రామమూర్తి నాయుడు
నారాయణ రెడ్డిలతో పాటు పలువురు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం



పలమనేరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులకు గురువారం చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో 8.9.10 తరగతులకు చెందిన 4 లక్షల విద్యార్థులు విద్యార్థులు హాజరు కాగా సుమారు 20 వేల మంది ఉతీర్ణులయ్యారు. ఇందులో భాగంగా పలమనేరులో జరిగిన చెకుముకి సైన్స్ సంబరాల్లో 550 మంది పాల్గొన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించిన హెచ్ ఎంలు.ఉపాధ్యాయులకు జనవిజ్ఞానవేదిక అధ్యక్షుడు అరుణ్ ప్రసాద్. ప్రధాన కార్యదర్శి యుగంధర్ బాబు. ప్రత్యేక అభినందనలు తెలిపారు. తదుపరి మండలస్థాయి సైన్స్ సంబరాలు సెప్టెంబర్ 4న జిల్లాస్థాయిలో 27న నవంబర్ 1,2,3 తేదీల్లో రాష్ట్రస్థాయిలోను ఉంటాయని వారు తెలిపారు.

## గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్ గురువారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, కాణిపాకం ఎస్సై నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని సేవలో పలువురు ప్రముఖులు





కాణిపాకం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని గురువారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈమేరకు సిక్కిం రాష్ట్ర మంత్రి బోజ్‌రాజ్‌రాయ్, రాష్ట్ర దేవాదాయశాఖ ఛీఫ్ ఇంజనీర్ జివి.శేఖర్‌లు వేర్వేరుగా కాణిపాకవ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు వాసు,కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వ్‌యాత్రకు పేర్లును నమోదు చేసుకోండి

కాణిపాకం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

సోమనాథ్ స్వాభిమాన్ సర్వ్‌యాత్ర- 1000 ఏళ్ళ అఖండ విశ్వాసం కార్యక్రమంలో భాగంగా ఈనెల 31న నిర్వహించే సోమనాథ్ యాత్రకు ఆసక్తి గల భక్తులు తమ పేర్లును కాణిపాప దేవస్థానంలో నమోదు చేసుకోవాలని ఆలయ ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. రాష్ట్రంలో యువజన, సాంస్కృతిక, పర్యాటక శాఖల అధ్వర్యంలో ఈనెల 31న సోమనాద్ దేవాలయం దర్శనంకు సోమనాథ్ స్వాభిమాన్ సర్వ్‌యాత్ర-1000 ఏళ్ళ అఖండ విశ్వాసం కార్యమ్రంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు కాణిపాకం దేవస్థానం తరపున 40 మంది ఆసక్తిగల భక్తులను ఈయాత్రకు ఉచితంగా పంపనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో ఈనెల 31న విజయవాడ నుండి ఈయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ యాత్రలో పాల్గొనే భక్తులకు ఉచిత బోజనవసతి, రవాణా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి గల భక్తులు తమపేర్లును కాణిపాకం దేవస్థానంలో నమోదు చేసుకోవాలని ఈఓ పెంచల కిషోర్ తెలిపారు.

## సెప్టెంబర్ 3న కుప్పం మండల మీట్

కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

కుప్పం మండల సాధారణ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 3వతేది ఉదయం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రాజే ంద్రప్రసాద్ తెలిపారు. సమావేశానికి ఎంపికైన ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

# నేషనల్ టాలెంట్ టెస్ట్ ఆంతే 2026 లాంఛనంగా ప్రారంభం



**తిరుపతి విద్య, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి ఉన్నత విద్యకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించేందుకు నిర్వహిస్తున్న ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష ఆంతే2026 ను గురువారం తిరుపతిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఆకాష్ ఏరియా సేల్స్ గ్రోత్ హెడ్ మోడెమ్ నరసింహులు మాట్లాడుతూ ఆంతే పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నీట్, జేఈఈ కోర్సుల్లో 100 శాతం ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఈ పరీక్ష ద్వారా సుమారు రూ.2.5 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లను అందించనున్నట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు.9 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని, ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకుని పరీక్షకు హాజరుకావచ్చని చెప్పారు. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 1 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆఫ్‌లైన్ పరీక్షలు అక్టోబర్ 11, 25, నవంబర్ 1 తేదీల్లో ఆకాష్ కేంద్రాలతో పాటు సంస్థ నిర్వహించే వివిధ కేంద్రాల్లో జరుగుతాయని వివరించారు.గత 16 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఆంతే పరీక్షకు ఇప్పటివరకు కోటి మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని నరసింహులు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉచిత శిక్షణ పొందడంతో పాటు జాతీయ స్థాయిలో టాప్10 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. తిరుపతి ప్రాంతానికి చెందిన విద్యార్థులు సైతం నీట్, జేఈఈ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో సంస్థ అకాడమిక్ ప్రతినిధులు బండ్ల లక్ష్మయ్య, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ

– కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు కేంద్రీయ విద్యాలయంలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన మౌళిక సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఇరువారంలోని కేంద్రీయ విద్యాలయంను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రీయ విద్యాలయంలోని విద్యా, మౌళిక వస తులు, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, పరిసరాల పరిశుభ్రత తదితరాలపు పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయంలో తరగతులు సక్రమంగా నిర్వహిస్తున్న తీరుఎపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయంకు సంబంధించి మౌళిక వసతులు లేదా ఇతర అవసరాలు వుంటే తనను సత్వరం సంప్రదించాలని, అవసరమైన సమస్యలను పరిష్కరించేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. అలాగే మంగసముద్రం వద్ద కేంద్రీయ విద్యాలయం నిర్మించడానికి కేటాయించిన 8 ఎకరాల స్థలంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించి త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ పి.అనిల్‌కుమార్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిఇఓచే మధ్యాహ్న భోజనం తనిఖీ

**బంగారుపాళ్యం, ఆగస్టు 27 ప్రభాతవార్త:**



మండలంలోని గుండ్లకట్టమంచి జడ్పీ ఉన్నత పాఠశాల నందు గురువారం మధ్యాహ్న భోజనంను జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు. అంతకు ముందు డిఇఓ లక్ష్మీనారాయణ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. టెన్త్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నందు ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం రుచికరంగా పిల్లలకు అందించాలని వంట వారికి సూచించారు. ఇటీవల పాఠశాల పరంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలపై విచారణ చేపట్టారు. అందుకు సంబంధించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా విచారణ నిర్వహించారు. పాఠశాల నందు దాతల సహకారంతో విద్యార్థులకు డైనింగ్ హాలు ఏర్పాటుకు కృషి చేయాలని హెడ్మాస్టర్ బేరినాథ్‌కు సూచించారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయకమయ్య స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట:: ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:** రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ పరిధిలోని పరిధిలోని మిట్టమీద పల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీవినాయకస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టల్లో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతమని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రూపనందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మలు అన్నారు. గురు వారం సాయంత్రం గ్రామంలో ఆలయ అర్చకులు వేదమంత్రోచనల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్ర ̃మాన్ని అత్యంత వైభ వపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఆయన అన్నారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి ధ్వజస్తంభం ప్రతిష్టతో ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంచరించుకోవడం ఎంతో ఆనందదాయకమని వారు అన్నారు. ఇప్పటికే రైల్వేకోడూరు నియోజకవర్గంలో పాత దేవాలయాలను అభివృద్ధి పరచడంలో తమ వంతు సహకారం చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తి భావాలతో ఆత్మ శుద్ధి చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, ఆలయ పూజారులు మరియు గ్రామస్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాలను వార్లకు అందజేశారు.

## యువతి ఆత్మహత్య కలకలం!

**శ్రీకాళహస్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**



పట్టణంలోని రాజీవ్‌నగర్‌కాలనీలో విషాదం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా వున్నాయి. రాజీవ్ నగర్‌కు చెందిన గిరిబాబు, తనుషా దంపతులుతిరుపతిలోని ఓ ప్రైవేటు కళ్యాణమండపంలో క్యాటరింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం రాత్రి తిరుపతిలో పని చేస్తుండగా భార్యభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. మనస్తాపానికి గురైన తనుషా అదే రాత్రి తన స్నేహితురాలు చంద్రికతో కలిసి శ్రీకాళహస్తిలోని తన ఇంటికి వచ్చేసింది. అయితే గురువారం తెల్లవారుజామున చంద్రిక నిద్రలేచేసరికి తనుషా ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని విగతజీవిగా కనిపించింది. దీంతో భయాంద్రోళనకు గురైన చంద్రిక వెంటనే శ్రీకాళహస్తి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు పరుగెత్తి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే టూటౌన్ సిఐ నాగరాజు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనపరుచుకొని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఆత్మహత్యకు కారణమా లేక ఇతర కారణాలు ఏమైనా వున్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

## కూటమి అంటే...అభివృద్ధికి మారుపేరు: ముక్కా రూపనంద



**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
రైల్వే కోడూరు నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అభివృద్ధి అంచులంచలుగా జరుగుతుందని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు చొరవేనని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనందరెడ్డి అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలం లోని రాఘవ రాజాపురం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అత్యంత ఆధునికరణ ద్వారా అభివృద్ధి పథంలోకి తెస్తున్నామని ఆయన అన్నారు. త్వరలోనే రైల్వేకోడూరు మండలంలోని ఆర్టీసీ బస్టాండ్లను ఆరు కోట్ల రూపాయలతో అభివృద్ధిలోకి తెస్తున్నామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు డయాలసిస్ సెంటర్ కూడా త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఇటీవలే జరిగిన అభివృద్ధి పనుల్లో రైల్వేకోడూరుకు అధిక మోతాదులో నిధులు కేటాయించామని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీరు, సిమెంట్ రోడ్లు తోపాటు మోలిక వసతులను కూడా వేగవంతంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాను సారం పూర్తిగా రైల్వేకోడూరు మండలంలోని ఐదు మండలాలను అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తామని అన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఏ నియోజకవర్గానికి తీసిపోని విధంగా రైల్వేకోడూరులో సంబంధిత బాధితులకు ఇంటి వద్దకే చెక్కులను అందజేయడం జరుగుతుందని అన్నారు. రైతుల విషయంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న సబ్సిడీలు ద్వారా మరింత రైతులు అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమయ్యే పనిముట్లను అందజేస్తున్నదని వారు అన్నారు. ఇటీవల నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తెచ్చామని ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని రూపానంద రెడ్డి తెలియజేశారు.

## శ్రీరాముల ఆలయ నిర్మాణానికి ధ్వజరెడ్డి హామీ



**రైల్వేకోడూరు రూరల్,ఆగస్టు 27 ప్రభాతవార్త:**
రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లి అరుంధతివాడలో గురువారం రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజరెడ్డి శ్రీరాములు వారి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అదే విధంగా గ్రామంలో చిన్నచిన్న అభివృద్ధి పనులు కూడా వేగవంతంగా పూర్తి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దార్ల చంద్రశేఖర్, ఆర్వి రమణ, ఆనాల చంగల్‌రెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, గౌతమ్‌రెడ్డి, కంభం శ్రీనివాసులరెడ్డి, రమణారెడ్డి తోపాటు రెడ్డివారిపల్లి కి చెందిన అరుంధతిలు భారీగా పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకల పెంపకంతో స్వయం ఉపాధికి బాట



**తిరుపతి విద్య, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
గ్రామీణ యువత, రైతులు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి శాస్త్రీయ విధానాలను అనుసరిస్తే గొర్రెలు, మేకల పెంపకాన్ని లాభదాయకమైన వ్యాపారంగా అభివృద్ధి చేసుకోవచ్చని విశ్వవిద్యా లయ ఉపకులపతి డాక్టర్ జె.వి. రమణ అన్నారు. సరైన నిర్వహణతో పాటు మార్కెట్‌పై అవగాహన పెంచుకోవడం ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొంద వచ్చని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి, అదనపు ఆదాయ అవకాశాలను పెంపొందించే ఉద్దేశంతో నిరంతర పశువైద్య విద్య, సమాచార కేంద్రం (సీసీవీసీ), తిరుపతి ఆధ్వర్యంలో మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణను గురువారం ప్రారంభించారు. ఆగస్టు 27 నుంచి 29 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 66 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి డాక్టర్ జె.వి. రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గొర్రెలు, మేకల పెంపకం ముఖ్యమైన ఉపాధి మార్గంగా కొనసాగుతోందన్నారు. అయితే పశువుల ఆరోగ్యం, పోషణ, సంతానోత్పత్తి, పెంపకం వంటి అంశాల్లో శాస్త్రీయ పద్ధతులను పాటించి నప్పుడే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.సీసీవీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. సుజాత మాట్లాడుతూ యువతలో స్వయం ఉపాధిపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో వారికి పెంపకంపై సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఫారం నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, అందుబాటులో ఉన్న ఇతర ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకునే విధానాన్ని కూడా శిక్షణలో వివరిస్తున్నట్లు పేర్కొన్నారు.శిక్షణలో పాల్గొన్న వారు గ్రామాలకు తిరిగి వెళ్లిన తర్వాత నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి ఫారాలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. స్వయం ఉపాధి పొందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో డాక్టర్ ఎం. కల్యాణచక్రవర్తి, డాక్టర్ ఏ. రెడ్డి వరప్రసాద్, సీసీవీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## కిషోరబాలికలకు అవగాహన

**శ్రీకాళహస్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త :**



బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం. ఉమేష్‌రావు అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పూసల వీధిలోని ప్రజల వద్దకు వెళ్ళి ఎన్డీయే కూటిమి యొక్క రెండేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వెనుకబడిన కులాలకు రాజకీయ సాధికారత దక్కకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసిపి, స్థానిక సంస్థలలో తమ ప్రాతినిధ్యం పెంచుకోవడానికి బిసిలకు ఎంతో ఉపయుక్తమైన 34శాతం రిజర్వేషన్లను అడ్డుకునే ఉద్దేశ్యంతో కుట్రపూరితంగా తమ పార్టీకి చెందిన నాయకులైన రామాంజనేయుడు, బి. ప్రతాప్‌రెడ్డితో హైకోర్టులో కేసులు వేయించిన బిసి ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని ఆరోపించారు. కనీస అర్హత లేని వారితో గ్రూప్ 1 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వైసిపి పార్టీ ఎన్ని కుట్రలు చేసినా బిసిలకు అండగా తెలుగుదేశం పార్టీ వుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంఘం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్ళపాళెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు పూల శేఖర్, శంకరయ్య, సుబ్రమణ్యం, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతరాముల మహాకుంభాభిషేకం



**తొట్టంబేడు, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
మండలంలోని లింగమనాయుడుపల్లి అరుంధతివాడలో వెలసిన సీతారాముల మహాకుంభాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. కార్యక్రమాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపిపి నిర్మలమ్మ, గంధం ఆనంద్, కోగిల రూపేష్, మనోజ్, చింత రాజేంద్ర, గంగరాజు, కోకిల ఉదయ్‌కుమార్, ఒసరయ్య, తుమ్మూరు సురేష్, వెంకటకృష్ణయ్య, రంగయ్య, కురవకనేరి యువత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై...శ్రీసిటీ పోలీసుల దాడి

– ఒకరి అరెస్ట్, ట్రాక్టర్ స్వాధీనం

**వరదయ్యపాలెం, ఆగస్టు 27 ప్రభాతవార్త:**



శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎగుమదురై వద్ద తమిళనాడుకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ మరియు ట్రాలీని శ్రీసిటీ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వరదయ్యపాలెం మండలం, చిలమత్తూరు గ్రామానికి చెందిన చెంచయ్య కుమారుడు బాబు (27) అనే వ్యక్తి ఇసుకను అక్రమంగా సరిహద్దు దాటించేందుకు ప్రయత్నిస్తుండగా ఎగుమదురై వద్ద పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఏ 2 ట్రాక్టర్ యజమాని తేజలను నిందితులుగా పోలీసులు తెలిపారు. ట్రాక్టర్ (ఇంజిన్ నెం: జడ్‌టిఏ5హెచ్‌ఈఎన్ 8838, ఛాసిస్ నెం: ఎంబిఎన్‌జిఏఏఈ1పిటిజడ్ఏ05563) ఇసుకతో ఉన్న ట్రాలీ సంఘటనా స్థలంలోనే అధికారులు పంచనామా/ప్రొసీడింగ్స్ పూర్తి చేసి, ఇసుక లోడుతో ఉన్న వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, డ్రైవర్ ఏ1 బాబును అరెస్టు చేసినట్లు, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీసిటీ పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు




**వరదయ్యపాలెం, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూములను ఆక్రమిం చేందుకు ప్రయత్నించినా, అక్రమ నిర్మాణాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని వరదయ్యపాలెం తహశీల్దార్ శివరామసుబ్బయ్య హెచ్చరించారు. వరదయ్యపాలెం మండల పరిధిలోని ప్రభుత్వ భూమిని పరిరక్షించే చర్యల్లో భాగంగా అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి చెందిన భూములను ఎవరైనా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం, హద్దులు మార్చడం లేదా ఇతరుల పేర్లతో స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు రెవెన్యూ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని, అక్రమాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకటరమణతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శివయ్యసేవలో మెగాస్టార్ సోదరి



**శ్రీకాళహస్తి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్ర మైన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థా నంను గురువారం మెగాస్టార్ చిరంజీవి సోదరి మాధవి విచ్చేశారు. జనసేన పార్టీ నాయకులు ఆమెకు సాదర ఆహ్వానం పలికారు. ప్రత్యేక దర్శనా నంతరం వేదపం డితులచే ఆశీర్వచనాలను అందించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు శేషవస్త్రాలను అందించారు. కార్యక్రమంలో జనసేననాయకులు జయప్రకాష్, కుమార్,మహేష్,రఘు, రవి తేజ, మోహన్, నారా యణ, ఢిల్లీబాబు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I Shaik Dadakhalandar S/o Shaik Khasim Peera R/o Flat No 402, Rajesh Enclave, Madhura Nagar, Tirupati, Andhra Pradesh - 517501, have changed my name to "S D Khalandar".
(Ro.No.21663)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# అవిలాలలో కుప్పకూలిన భవనానికి...ఎలాంటి అనుమతులు లేవ్!



తిరుపతిరూరల్, ఆగస్టు27 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం అవిలాల గ్రామ పంచాయతీలో బుధవారం నెలమట్టమైన నాలుగు అంతస్తుల భవనం విషయంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ భవనానికి తుడా లేదా గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు తీసుకోలేదని పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టడం, నిర్మాణ నాణ్యతలో లోపాలు ఉండటం, పక్కనే నూతన భవన నిర్మాణానికి భారీ గోతులు తవ్వడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. కూలిన భవనానికి 2022-23 సంవత్సరం నుంచే గృహ పన్నులు చెల్లిస్తున్నప్పటికి నిర్మాణానికి సంబంధించి ఎటువంటి అధికారిక అనుమతులు లేవని అధికారులు తెలిపారు. ఇదే సమయంలో భవనం కూలిపోవడం తీవ్ర అందోళనకు గురి చేసింది. కూలి పోయిన భవనంలో జరిగిన నష్టం ఎంతమేరకు ఉందన్నదిపై గురువారం పోలీసులు సమగ్ర అంఛనాలు వేశారు. నాలుగు అంతస్తుల్లో ఎవరు నివసిస్తు న్నారు, ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతున్నాయి, వాటి వల్ల ఎంత ఆర్థిక నష్టం వాటిల్లిందనే అంశాలపై వివరాలు సేకరించారు. తిరుపతి అన్నమయ్య కూడలి నుంచి 200రోడ్డు బైపాస్ రోడ్డుకు వెళ్ళే మార్గమధ్యలో నిర్మాణ పనులు చేపడుతున్న నూతన భవనం బఫర్ జోన్‌లో ఉందని అధికారులు తెలిపారు. ఈ కారణంగానే అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అయినప్పటికీ నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని తనపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు కార్యదర్శి సుబ్బరాయుడు వెల్లడించడం మరింత సంచలనం రేపుతోంది. అనుమతులు లేకుండానే భారీ నిర్మాణాలు జరుగుతుండటం, వాటిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వంటి అంశాలు ఈ ఘటనతో మరోసారి వెలుగులోకి వచ్చాయి. భవన నిర్మాణ నియమావళి పాటించకపోతే ఎంతటి ప్రమాదాలు సంభవిస్తాయో ఈ ఘటన స్పష్టంగా చాటి చెప్పింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రేణిగుంట రైల్వే స్టేషన్‌కు 164 ఏళ్లు

**-ఘనంగా జన్మదిన వేడుకలు**
**-ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**





రేణిగుంట, ఆగస్టు 27 ప్రభాతవార్త: రేణిగుంట రైల్వే స్టేషన్ 164వ జన్మదిన వేడుకలు గురువారం స్టేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రైల్వే మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలకు గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) చంద్రశేఖర్ గుప్త, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైల్వే అధికారులు, వివిధ విభాగాల సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది, పెన్షనర్ అసోసియేషన్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. డీఆర్ఎంకు ఆర్‌పీఎఫ్ సిబ్బంది కవాతుతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన రైల్వే స్టేషన్ జన్మదిన వేడుకలకు గుర్తుగా బెలూన్లను గాలిలోకి ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో వందేమాతరం గీతాన్ని ఆలపించగా, ముగింపులో జాతీయ గీతాన్ని ఆలపించారు. రేణిగుంటలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలను అధికారులు, రైల్వే ఉద్యోగులు, పెన్షనర్లు ఆసక్తిగా తిలకించి అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మెమొంటోలతో సత్కరించారు. 164 ఏళ్ల రేణిగుంట రైల్వే స్టేషన్ చరిత్రను ప్రతిబింబించేలా పాత, నూతన రైల్వే చిత్రాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీల ద్వారా రైల్వే స్టేషన్‌కు సంబంధించిన చారిత్రక విశేషాలు, పాతకాలం నాటి రైల్వే దృశ్యాలను ప్రదర్శించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనను అధికారులు, పెన్షనర్లు, ఉద్యోగులు ఆసక్తిగా తిలకించారు. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ కార్యదర్శి జి. జయం కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ రేణిగుంట రైల్వే స్టేషన్ 164వ జన్మదిన వేడుకలను నిర్వహించి నందుకు డీఆర్ఎంతో పాటు రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగుల సేవలను కొనియాడారు. సీనియర్ పెన్షనర్లైన రిటైర్డ్ స్టేషన్ మాస్టర్ ఎం. ఆంజనేయులు, రిటైర్డ్ మెయిల్ గార్డు పి. శ్రీపతి, రిటైర్డ్ ప్యాసింజర్ గార్డు సి. గురుమూర్తి, రిటైర్డ్ షంటింగ్ మాస్టర్ ఎస్.కె. అల్లాబక్ష్, రిటైర్డ్ లోకో పైలట్ పి. కృష్ణమనాయుడులను డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఘనంగా సన్మానించారు. వారికి మెమొంటోలు, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. డీఆర్ ఎం మాట్లాడుతూ రైల్వే అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగులు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది సమష్టి కృషిని అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. సత్యనారాయణ, డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ పూర్ణచందరావు, సీనియర్ సీడీఓ ప్రణయ్, చీఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ చెంచురెడ్డి, స్టేషన్ మేనేజర్ ఎం. శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు. రైల్వేలోని కమర్షియల్, ఎలక్ట్రికల్, టెలికాం, ఆర్‌పీఎఫ్ తదితర విభాగాల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి పెన్షనర్ అసోసియేషన్ నాయకులు కె. కళాధర్, డివిజనల్ ప్రెసిడెంట్ ఏ. పరమేశ్వరరాజు, జి. వెంకటమణి, రేణిగుంట పెన్షనర్ అసోసియేషన్ చైర్మన్ ఎస్. హసన్‌సాహెబ్, ఆర్.నగేష్, బి. రాజేంద్రన్, ఎం. అప్పారెడ్డి, ఆర్.ఎస్. జ్ఞానశేఖర్, పి.వెంకటేశ్వర్లు తదితర ఆఫీస్ బేరర్లు, పెన్షనర్లు, రైల్వే ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రేణిగుంట ఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండర్ రాజగోపాల్ రెడ్డి, ఐపీఎఫ్ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

## భక్తిశ్రద్ధలతో తొండమాన్‌పురంలో పవిత్రోత్సవాలు



శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవిభూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వ రాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల సందర్భంగా మూడవ రోజు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్థానిక ఆచారం మేరకు టిటిడి అధికారులు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉదయం మేళతాళాలు, మంగళవాయిద్యాలతో పవిత్రాలను ఊరేగింపుగా జరిపారు. తరువాత స్వామిఅమ్మవార్లకు పవిత్రాలను సమర్పిం చారు. ముగింపు సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన పూజలతో పుణీతమైన పవిత్రాలను భక్తులకు అందించనున్నట్లు టిటిడి అధికారులు గురువారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని పవిత్రాలను స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో టిటిడి సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుధీర్, అర్చకులు రమణస్వామి, గోపిస్వామి, బాబుస్వామి, గ్రామస్తులకు కందాటి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిటిడి ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలు

**-చైర్మన్ బీఆర్‌నాయుడు**



తిరుమల, ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలందిస్తామని టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలిపారు. స్విమ్స్ నూతన డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ జగదీష్ గురువారం ఉదయం తిరుమలలో చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బి.ఆర్.నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ ను చైర్మన్ అభినందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్విమ్స్ ఆస్పత్రికి డాక్టర్ జగదీష్ ను డైరెక్టర్ గా నియమించడం జరిగిందన్నారు. చాలా అనుభవజ్ఞులైన, గొప్ప పేరు, దూరదృష్టి గల వైద్యులైన డాక్టర్ జగదీష్ నేతృత్వంలో స్విమ్స్ ఆసుపత్రిలో అత్యున్నతమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. స్విమ్స్ ఆసుపత్రిని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, త్వరలో చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. స్విమ్స్ నూతన డైరెక్టర్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు సంకల్పం మేరకు చైర్మన్ బిఆర్ నాయుడు, ఈఓ రవిచంద్ర సూచనలతో స్విమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తిరుపతిని ఇంటిగ్రేటెడ్ మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తామని, స్విమ్స్ ఆసుపత్రిలో వైద్యంపై రోగుల్లో నమ్మకం కలగించి ఎప్పటికప్పుడు అత్యాధునిక వైద్యం అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవలను మరింత విస్తరించి పేదరోగులకు ఆర్థిక భారం తగ్గిస్తామని తెలియజేశారు.

## నూతన టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలి - చైర్మన్ మన్నెం రామిరెడ్డి





తిరుపతి విద్య, ఆగస్టు 27 ప్రభాతవార్త: ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన సాంకేతికతలపై అవగాహన పెంచుకోవడంతో పాటు వాటిని సమర్థంగా వినియోగించుకుని విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆలోచనా విధానం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. తిరుపతికరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం గురువారం ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కేవలం మార్కులే ప్రామాణికం కాదని, విద్యార్థుల సామర్థ్యం, ప్రతిభ, నూతన ఆలోచనలు ముఖ్యమని అన్నారు. విద్యార్థులు చదువుకునే దశలోనే నూతన సాంకేతికతలను నేర్చుకుని, వాటి ఆధారంగా ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడానికి కళాశాలలో అనేక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు రూపొందించే నూతన ప్రాజెక్టులకు కళాశాల నుంచి అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. 3డీ టెక్నాలజీతో వినాయక ప్రతిమను రూపొందించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కళాశాల జాయింట్ సెక్రటరీ, డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతి నూతన ఆలోచనను ప్రోత్సహించేందుకు కళాశాల యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. ఏఐసీటీఈ సహకారంతో ఏర్పాటు చేసిన ఐడియా ల్యాబ్ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడు తుందని తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను ప్రయోగా త్మకంగా పరిశీలించి, ఉపయోగకరమైన ఆవిష్కరణలుగా మలుచుకునే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్ ఇంజనీర్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దేందుకు పరిశోధనాత్మక విద్యకు శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కళాశాలను ఎంపిక చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. జయచంద్ర మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ల ద్వారా బహుళజాతి సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వాసు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు గోవిందరాజస్వామి ఆలయంలో శ్రావణ ఉపకర్మ



తిరుపతి, ఆగస్టు 27ప్రభాతవార్త: తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో నేడు శ్రావణ ఉపకర్మను ఆగమోక్తంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 6.30 గంటలకు గోవిందరాజస్వామి, కృష్ణస్వామిని మంగళవాయిద్యాల నడుమ కపిలతీర్థంలోని ఆళ్వార్‌తీర్థానికి ఊరేగింపుగా తీసుకువెళతారు. అక్కడ స్వామివారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4.30 నుండి 6.30 గంటల వరకు స్వామివారు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

## మంత్రాలయం రాఘవేంద్రస్వామికి శేషవస్త్రాలు



తిరుమల, ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి నుండి మంత్రాలయం రాఘవేంద్ర స్వామికి పట్టువస్త్రాలు తీసుకెళ్ళారు. రాఘవేంద్రస్వామి 355వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా టిటిడి తరపున ఈఓ ముద్దాడ రవిచంద్ర గురువారం శేషవస్త్రం సమర్పించారు.

## ఆటోను ఢీకొట్టిన లారీ నలుగురికి గాయాలు



తడ, ఆగస్టు 27 ప్రభాతవార్త : తడ పట్టణం రైల్వే స్టేషన్ నుండి పూడి కుప్పంకు వెళ్తున్న ఆటోను సుజాత నగర్ వద్ద నెల్లూరు నుండి చెన్నై వెళ్తున్న గుర్తు తెలియని లారీ అతివేగంగా నిర్లక్ష్యంతో వచ్చి ఆటోను వెనుక భాగంలో ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పూడి కుప్పం గ్రామానికి చెందిన కొత్తకుప్పం మూర్తివారి కుటుంబ సభ్యులు తీవ్ర గాయాలు కావడంలో స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు తడ పోలీస్ స్టేషన్ నందు బాధితులు ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సెప్టెంబర్ 2న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

బాలాయపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: సెప్టెంబర్ నెల రెండో తేదీ ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో దాసరి నారాయణ తెలిపారు. వైద్య ఆరోగ్యం, వీజీ రాంజీ పథకం, వ్యవసాయం తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరుగుతుంది అని చెప్పారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

# రూ.75కోట్లతో మున్సిపాల్టీ అభివృద్ధి పనులు : కమిషనర్



పలమనేరు, ఆగస్టు 27 ప్రభాతవార్త : పలమనేరు మున్సిపాల్టీ అభివృద్ధికి రూ. 75 కోట్లు విడుదలైనట్లు కమిషనర్ లోకేష్ వర్మ తెలిపారు. గురువారం స్థానికమున్సిపల్ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పలమనేరు ఎంఎల్ ఏ అమరనాథరెడ్డి చొరవతో జిల్లా కలెక్టర్ ఈ నిధులు విడుదల చేశారని తెలిపారు. ఇందులో రూ.20కోట్లతో సీసీ రోడ్లు. పైప్ లైన్లు. డ్రైనేజీలు తదితర పనులు చేపడతామన్నారు. అలాగే రూ 8కోట్లతో ఎలీనో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణ. కొత్తగా 5 బోర్లు ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. రూ.3కోట్లతో 3పార్కులు అభివృద్ధి. మరో 3కోట్లతో గంటావూరు. గడ్డూరు. నీళ్లకుంట. దండుమిట్ట. గొబ్బిళ్లకోటూరు. టి ఎస్ అగ్రహారం. లక్ష్మీనగర్ లో అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు. ఇక పెద్ద చెరువు చుట్టూ పెన్సింగ్ ట్రాక్. వాకింగ్. స్పాట్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే పలమనేరు సమీపంలోని టీ ఎస్ అగ్రహారం వద్ద అటవీ ప్రాంతంలో ఏర్పాటు చెందిన డంపింగ్ యార్డును తిరిగి అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో పలమనేరు మున్సిపాల్టీ డంపింగ్ యార్డు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంటూ 3 సార్లు అవార్డు కూడా పొంది ప్రథమస్థానంలో నిలిచిందని ఐతే కొన్ని కారణాల వల్ల వెనుకబడి పోయిందన్నారు. తిరిగి పూర్వ వైభవం తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇక మున్సిపాల్టీలో పారిశుధ్యం అమలుకు మహిళాసంఘాలతో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తామన్నారు. విడుదలైన నిధులతో మరో రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## చిలుక వాహనంపై ఊరేగిన గణనాథుడు



కాణిపాకం, ఆగస్టు 27 ప్రభాతవార్త: శ్రావణిపౌర్ణమి సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో స్వామివారు ఉభయదేవేరులతో కలసి చిలుకవాహనం అధిరోహించి గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శమిచ్చారు. పవిత్ర శ్రావణిపౌర్ణమి సందర్భంగా ప్రధాన ఆలయంలో సిద్ధిబుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పూజలు, ఆలయ అలంకార మండపంలోని కళా ్యణ వేదిక వద్ద స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులు వుంచి వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహించారు. అలాగే స్వామివారికి చిలుకవాహన సేవను, స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు చేసి అనంతరం చిలుక వాహనంపై వుంచి గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన రేపాకుల మోహన్‌శెట్టి సోదరులు ఉభయదారులుగా వ్యవహరించగా ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలుగులో ...బహ్మసూత్రాల అనువాదం

**- శ్రీకాళహస్తిలో గ్రంథావిష్కరణ**



శ్రీకాళహస్తి, ఆగస్టు 27 ప్రభతవార్త: సంస్కృతంలో అత్యంత ఘనమైన బ్రహ్మ సూత్రాలను సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సరళ తెలుగులోకి అనువదించిన శ్రీకాళహస్తిశుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతులు 96 ఏళ్ళ విద్యాస్వరూపా నందస్వామి కృషిని మఠాధిపతులు కొనియాడారు. ఆయన అనువాదం చేసిన బ్రహ్మసూత్ర తత్వప్రకాశిత గ్రంథావిష్కరణ వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మఠాధిపతులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక తత్వబోధనతో పాటు సైన్స్ విద్యను కలబోస్తూ సామాన్య ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, సామాజిక చైతన్యం కలిగించేలా గ్రంథం రూపొందించబడిందన్నారు. 96 ఏళ్ళ వయస్సులో ఇంతటి బృహత్తక కార్యాన్ని పూర్తి చేయడం విద్యా స్వరూపానందగిరి స్వామికే సాధ్యమైందని, ఇది నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. అనంతరం దేవస్థానంమాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మఠాధిపతులను, స్వామిజీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు, జనార్ధన్, రత్నంరెడ్డి తదితరులు ప్రముఖులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నీలకంఠేశ్వరుని రథోత్సవం



శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయమైన ఊరందూరు గ్రామంలో నిర్వహిస్తున్న నీలకంఠేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కన్నుల పండువగా రథోత్సవం నిర్వహించారు. చిన్నఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య పర్యవేక్షణలో కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు. స్వామిఅమ్మవార్ల ఆలయం వద్ద స్వామిఅమ్మవార్లను ఆలయ అర్చకులు జనార్ధన్ శర్మ, గిరిధర్ శర్మలు ముస్తాబుచేశారు. రథాన్ని చక్కగా అలంకరించి స్వామిఅమ్మవార్లను స్తానిక ఆచారం మేరకు శాస్త్రోక్తంగా వేదమంత్రాలు పఠిస్తూ రథంలో ప్రతిష్టించారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలోని నాలుగు వీధులను నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా ముస్తాబు చేశారు. హరహర మహాదేవ అంటూ గ్రామస్తులు రథం ముందుకు సాగింది. శుక్రవారం రాత్రి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగి దుర్గాప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

